జిల్లాలో భారీ వర్షం

భీమవరంలో నీటమునిగిన రోడ్డు

భీమవరం రూరల్ : భీమవరంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా అరుంధతీపేట, రెండో పట్టణంలోని సుబ్బారెడ్డి గుడి సమీపంలోని మూడు వీధులు, బస్టాండ్ ప్రాంతంలో వర్షపు నీరు పెద్ద ఎత్తున చేరడంతో ఆయా ప్రాంతంలోని ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి.

పెనుమంట్ర : మండలంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం పడింది. పొలమూరు, చెన్నాడచెరువు, నెగ్గిపూడి, చోడసాని వారి వీధిలో వర్షపు నీరు నిల్వ ఉండిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.

పోస్టు ఇచ్చారు.. జీతం మరిచారు..!

- రెండో ఎంఇఒల పరిస్థితి అగమ్యగోచరం
- నాలుగు నెలలుగా అందని జీతాలు
- ఆర్థిక ఇబ్బందులతో ఉద్యోగులు సతమతం
- ఉమ్మడి జిల్లాలో 47 మంది రెండో ఎంఇఒలు
- అక్టోబర్‌లోనైనా జీతాలందేనా..!

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రెండో ఎంఇఒలను ఆర్భాటంగా ప్రభుత్వం నియమించింది. కానీ వారికి జీతాలు ఇవ్వడం మాత్రం పూర్తిగా మరిచారు. గడిచిన నాలుగునెలలుగా జీతాలందక ఎంఇఒ-2 ఉద్యోగులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యావ్యవస్థ మార్పులో భాగంగా ప్రతీమండలానికి రెండో ఎంఇఒను ప్రభుత్వం నియమించింది. మండలాల్లోని సీనియర్ ప్రధానోపాధ్యాయులను ఈ పోస్టుల్లో నియమించింది. ప్రస్తుతం పనిచేస్తున్న ఎంఇఒలకు అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు అప్పగించగా, నియమించిన ఎంఇఒ-2లకు అకాడమిక్ బాధ్యతలు అప్పగించారు. స్కూళ్లకు సంబంధించి అకాడమిక్ మోనటరింగ్, ఉపాధ్యాయులకు శిక్షణాతరగతులు వంటి పనులను రెండో ఎంఇఒలు చూస్తున్నారు. ఇక్కడ వరకూ భాగానే ఉంది. పోస్టులో చేరిన వీరికి ఇప్పటి వరకూ ప్రభుత్వం జీతాలివ్వలేదు. ఏలూరు జిల్లాలో 27 మంది, పశ్చిమగోదావరి జిల్లాలో 20 మంది మండలానికి ఒకరు చొప్పున మొత్తం 47 మంది రెండో ఎంఇఒలు పనిచేస్తున్నారు. ఈ ఏడాది జూన్ 19వ తేదీన వీరంతా బాధ్యతలు చేపట్టారు. దాదాపు నాలుగు నెలలు గడిచిపోయింది. ఇప్పటి వరకూ జీతాలు అనేవి ఇవ్వలేదు. వీరంతా సీనియర్ ప్రధానోపాధ్యాయులే. నెలకు రూ.లక్ష, ఆపైన వరకూ జీతాలు అందుకుంటున్నవారే. నాలుగు నెలలుగా జీతాలందకపోవడంతో ఒక్కొక్కరికి దాదాపు రూ.నాలుగు లక్షలపైనే జీతం పెండింగ్‌లో ఉంది. ఈ జీతాలపై ఆధారపడి జీవించే కుటుంబాలకు నాలుగు నెలలుగా జీతాలు లేకపోతే పరిస్థితి ఏమిటో వేరే చెప్పనక్కర్లేదు. ఒకటి, రెండు నెలలు అయితే ఏదోరకంగా సర్దుకుంటారు. ఏకంగా నాలుగు నెలలుగా జీతాల్లేకపోవడంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. తమకు వచ్చే జీతాల ఆధారంగా నెలవారీ ఖర్చులు, ఇఎంఐలు వంటివి ఏర్పాటు చేసుకుంటారు. నాలుగు నెలలుగా వేతనాలందకపోవడంతో ఖర్చులు సర్దుబాటు చేసుకోవడం కష్టతరంగా మారింది. కుటుంబ అవసరాలకోసం సైతం అప్పుచేయాల్సిన పరిస్థితి నెలకొంది. అక్టోబర్‌నెలలోనైనా జీతాలు ఇస్తారా అనేది ఇంకా స్పష్టత లేదు. ఇప్పటి వరకూ వీరికి జీతాలు బిల్లుచేసే డిడిఒ ఎవరనేది కూడా ప్రభుత్వం తేల్చలేదు. ఎట్టకేలకు రెండు రోజుల క్రితం డిఇఒ కార్యాలయంలో పనిచేసే ఎడిలకు డిడిఒ బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. ఈ నెల జీతాలు బిల్లుపెట్టే సమయం దాటిపోయింది. దీంతో అక్టోబర్ నెలలోనైనా జీతాలందుతాయనేది ప్రశ్నార్థంగానే మిగిలింది. అయితే అక్టోబర్ ఆరో తేదీ నుంచి పదోతేదీ మధ్యలో జీతాలకు సంబంధించి సప్లిమెంటరీ బిల్లులు పెట్టుకునే వెసులుబాటు ఉన్నట్లు చెబుతున్నారు. డిడిఒ బాధ్యతలను ప్రభుత్వం తేల్చడంతో వెంటనే జీతాల బిల్లులు పెడతారా.. లేక మరింత ఆలస్యమవుతుందో తెలియడం లేదు. జిల్లాలో చాలా మండలాలకు రెగ్యులర్ ఎంఇఒలు లేరు. వేరే మండలాల్లో పనిచేస్తున్న ఎంఇఒలకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో వారు తమమండలంతోపాటు వేరే మండలంలోని బాధ్యతలు నిర్వహించడం కష్టంగా మారింది. రెగ్యులర్ ఎంఇఒలు లేని మండలాల్లో రెండో ఎంఇఒగా నియమితులైన ఉద్యోగులకు పనిభారం సైతం ఎక్కువగానే ఉంటుంది. అకాడమిక్‌కు సంబంధించిన ఇబ్బందుల పరిష్కారంలో ఎంఇఒ-2 ఉద్యోగులు పనితీరు భాగానే ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కానీ ఎంఇఒ-2 ఉద్యోగులకు నాలుగునెలలుగా జీతాలు ఇవ్వకపోవడం మాత్రం విద్యాశాఖలో తీవ్రచర్చనీయాంశంగా మారింది. అక్టోబర్ నెలలో కూడా జీతాలు అందకపోతే ఉద్యోగులు ఆర్థికంగా మరిన్ని ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడనుంది.

చంద్రబాబు దోచుకుంటే, జగన్ పంచుతున్నారు

వైఎస్‌ఆర్ వాహన మిత్ర చెక్కుల పంపిణీలో డిప్యూటీ సిఎం కొట్టు

మాన్యువల్ చెక్కును అందజేస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అధికారాన్ని అడ్డం పెట్టుకుని చంద్రబాబు వందలు, వేల కోట్లు దోచుకుంటే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు కొన్ని లక్షల కోట్ల రూపాయలు పలు సంక్షేమ పథకాల రూపంలో పంచుతున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జరిగిన వైఎస్ఆర్ వాహనమిత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక హౌసింగ్ బోర్డు ఎస్‌విఆర్ సర్కిల్ వద్ద తాడేపల్లిగూడెం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డిఎస్-ఎస్.నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఆటో డ్రైవర్ల కష్టాలు తెలుసుకుని అధికారంలోకి రాగానే వారికోసం వాహన మిత్ర పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఆటో కార్మికులు ప్రతిరోజూ ఆటో నడపడం ద్వారా వచ్చే అరకొర ఆదాయం వారి కుటుంబాల పోషణకే సరిపోతుందని తెలిపారు. వారికి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ముఖ్యమంత్రి వాహనమిత్ర పథకం ద్వారా ప్రతి సంవత్సరమూ రూ.పది వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. దీనివల్ల ఆటో కార్మికుల కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయన్నారు. 2019కి ముందు ఈ డబ్బంతా ఏమైపోయిందనేది ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి అధికారంలో ఉండగా చంద్రబాబు తనకు కావాల్సిన వారికి మాత్రమే లబ్ధి చేకూర్చేవారని విమర్శించారు. అనేక కుంభకోణాలకు పాల్పడి కొన్ని వందల, వేల కోట్లు దోచుకుని దాచుకున్నారని విమర్శించారు. టిడిపి పాలనకు, వైసిపి పాలనకు తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ వాహన మిత్ర లబ్ధిదారులకు రూ.కోటీ 28 లక్షల 40 వేల చెక్కును అందజేసి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ హౌసింగ్ బోర్డు ఎస్‌విఆర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ఆటోలు, చిన్న కార్లు ర్యాలీ తాడేపల్లిగూడెంలోని ప్రధాన రహదారి మీదుగా పెంటపాడు వరకూ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కర్రి భాస్కరరావు, మాజీ జెడ్‌పిటిసి ముప్పిడి సంపత్‌కుమార్, వైసిపి యువజన నాయకులు కొట్టు విశాల్, ఆర్‌టిఒ ఎఒ కెఆర్‌కె.వర్మ పాల్గొన్నారు.

భీమవరం : ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ప్రారంభించి అత్యంత పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో వైఎస్ఆర్ వాహన మిత్ర ఐదో విడత సాయం పంపిణీ చేశారు. జిల్లాలో 8,568 మందికి రూ.8.57 కోట్ల మాన్యువల్ చెక్కును జెసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి ట్రాన్స్‌పోర్టు అధికారి కె.సంజయ్‌కుమార్, డిఎల్‌డిఒ కెసిహెచ్ అప్పారావు, ట్రెయినీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్ పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు జిల్లాతో ఎనలేని అనుబంధం..

స్వామినాథన్ సందర్శించిన మార్టేరు వరిపరిశోదనా సంస్థ ఇదే

- జిల్లాలో రెండు పర్యాయాలు పర్యటన
- ధాన్యానికి మద్దతు ధర కల్పించడానికి జిల్లా నుంచి ప్రాతినిధ్యం
- స్వామినాథన్‌కు రైతు కార్యాచరణ సమితి అధికార ప్రతినిధి
- సూర్యనారాయణ రాజు అత్యంత సన్నిహితుడు

ప్రజాశక్తి - భీమవరం

హరిత విప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, జన్యు శాస్త్ర నిపుణులు ఎంఎస్.స్వామినాథన్‌కు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాతో ఎనలేని అనుబంధం ముడిపడి ఉంది. ఆహార రంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు, ఆకలిని, పేదరికాన్ని పారదోలేందుకు ఆయన ఎన్నో పరిశోధనలు చేశారు. అధిక దిగుబడిని అందించే వరి, గోధుమ వంగడాలను అందించి దేశానికి ఎంతో మేలు చేకూర్చారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని, కష్టపడి చమటోడ్చి పంట పండించే రైతులకు కనీస మద్దతు ధర అందించాలనే దృఢ సంకల్పంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి ప్రాతినిధ్య వహించారు. జిల్లాలో రెండు పర్యాయాలు పర్యటించి అనేక అంశాలపై క్షుణ్నంగా అధ్యయనం చేశారు. 2007లో జిల్లాలో పర్యటించిన స్వామినాథన్ వ్యవసాయం, రైతుల కష్టాలు, శ్రమ, దిగుబడి, మద్దతు ధర వంటి అంశాలపై అధ్యయనం చేశారు. మూడేళ్ల తర్వాత మరొకమారు జిల్లాలో పర్యటించారు. ముఖ్యంగా ధరల నియమ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించిన ఆయన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. దీనిలో భాగంగానే ఏర్పడిన స్వామినాథన్ కమిటీ సిఫార్సు రైతుల పోరాటాల్లో ఇప్పటికీ ఒక ముఖ్యమైన డిమాండ్‌గా ఉంది. రైతు కార్యచరణ సమితి అధికార ప్రతినిధి, కీర్తిశేషులు మంతెన సూర్యనారాయణ రాజు స్వామినాథన్‌కు అత్యంత సన్నిహితులు. ఇరువురూ కలిసి అప్పట్లో జిల్లాలో పర్యటించారు.

జిల్లాతో సామినాథన్‌కు అనుబంధం

1967లో మార్టేరు పరిశోధనా స్థానం పరిశీలన

పెనుమంట్ర: ఎంఎస్.స్వామినాథన్ జిల్లాలోని మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని 1967లో సందర్శించినట్లు ఎడిఆర్ డాక్టర్ ఎం.భరతలక్ష్మి తెలిపారు. ఆయన మృతి బాధాకరమని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అప్పట్లో ఫిలిఫైన్స్ నుంచి టిఎన్-1, ఐఆర్-8ను భారతదేశంలో పరిచయం చేశారని తెలిపారు. పూర్వపు రోజుల్లో పొడుగు విత్తనాలకు బదులుగా పొట్టి విత్తనాలు పరిచయం చేశారని తెలిపారు. వాటిలో ప్రాముఖ్యత్యగల ఐఆర్-8ను ఆచంట రైతు నెక్కంటి సుబ్బారావు అభివృద్ధి చేసిన సందర్భంగా పంట దిగుబడి చూసిన సందర్భంలో మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానానికి స్వామినాథన్ వచ్చారని తెలిపారు. అదే లక్ష్యంతో చేసిన ప్రస్తుత ఎంటియు 1271 రకం 130 రోజుల నుంచి 140 రోజుల్లో పంట చేతికి వస్తుందని తెలిపారు. సుడిదోమను తట్టుకుంటుందని చెప్పారు. అలాగే ఎంటియు 1275 రకం 2023లో సెంట్రల్ రిలీజింగ్ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారన్నారు. దీన్ని ఎంటియు 1075, 1081, 1121 సంక్రమణ చేసి తయారుచేసిందన్నారు. ఈ విత్తనాన్ని తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి వంటి రాష్ట్రాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ విత్తనం అగ్గి తెగులు, మెడవిరుపు, ఆకు నల్లి వంటి తెగుళ్లను తట్టుకుంటుందని తెలిపారు.

మార్టేరులో సంతాప సభ

మార్టేరు పాటెక్నిక్ అధ్వర్యంలో వ్యవసాయ పరిశోధనా స్థానంలో స్వామినాథన్ సంస్మరణ సభను నిర్వహించారు. స్వామినాథన్ చిత్ర పటానికి పూలమాల వేసి, అనంతరం మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు నెక్కంటి సుబ్బారావు, ఆంధ్రా విశ్వ విద్యాలయ రిటైర్డ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్‌బాబు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

తాడేపల్లిగూడెం : ఎంఎస్.స్వామినాథన్ శాస్త్రవేత్తలకు, యువతకు ఆదర్శప్రాయులని డాక్టర్ వైఎస్ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ టి.జానకీరామ్ తెలిపారు. తొలుత స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జానకీరామ్ మాట్లాడుతూ గతేడాది వెంకట్రామన్నగూడెం ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన బిపి పాయ్‌రోజ్ గార్డెన్‌ను ఆన్‌లైన్‌లో స్వామినాథన్ ప్రారంభించారన్నారు. తన పరిశోధనా పుస్తకం 'టఫ్ గ్రాస్సెస్'కి స్వామినాథన్ ముందుమాట రాశారుని జానకీరామ్ తెలిపారు. స్వామినాథన్ సంతాప సభ వెంకట్రామన్నగూడెం ఉద్యాన కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జానకీరామ్, విశ్వవిద్యాలయ అధికారులు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, పరిశోధనా సంచాలకులు ఎల్.నారం నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ స్వామి, విశ్వవిద్యాలయ విద్యార్థుల వ్యవహారాల డీన్ సలోమిసునీత, ఎస్.సూర్యకుమారి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ ఇతర విశ్వ విద్యాలయ అధికారులు, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవి, ఉద్యాన కళాశాల ఆచార్యులు ఇమ్మానియేల్, రమాదేవి, ఉమాకృష్ణ, దివ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎస్‌సి రెండో సంవత్సరం చదువుతున్న ఉద్యాన కళాశాల విద్యార్థి ఎస్.ఉజ్వల్ మనోజ్ 'దివికేగిన వడ్లగింజ' అంటూ స్వామినాథన్ ఔన్నత్యాన్ని, అద్భుతమైన పరిశోధనా ఫలాలను కీర్తిస్తూ రాసిన కవిత అందరి హృదయాలను ఆకట్టుకుంది.

దేశానికి స్వామినాథన్ సేవలు అమోఘం

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాన్

భీమవరం : హరిత విప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్.స్వామినాథన్ దేశానికి అందించిన సేవలు అమోఘమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. మెంటేవారితోటలోని సిపిఎం కార్యాలయంలో స్వామినాథన్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ పూలమాలలు వేసి నివాళులర్పించింది. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపింది. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ వ్యవసాయరంగంలో స్వామినాథన్ దేశానికి విశేష సేవలందించారన్నారు. ఆహారరంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు ఆకలిని, పేదరికాన్ని పారదోలేందుకు ఆయన ఎన్నో పరిశోదనలు చేసి అధిక దిగుబడిని ఇచ్చే వరి, గోధుమ వంగడాలను రైతాంగానికి అందించి దేశానికి ఎన్నో సేవలుందించారని గుర్తు చేశారు. ప్రపంచ ఆహార బహుమతిని మొదటిసారిగా అందుకున్నారన్నారు. 1988లో స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించి విశేష కృషి చేశారని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తి సమగ్ర వ్యయానికి 50 శాతం అదనంగా కనీస మద్దతు ధర ఉండాలని సిఫార్సు చేసి రైతుల పక్షాన నిలిచిన గొప్ప శాస్త్రవేత్తగా ఆయన పేరొందారని తెలిపారు. రైతుల పోరాటాల్లో ఇప్పటికీ ఒక ముఖ్యమైన డిమాండ్‌గా సామినాథన్ సిఫార్సులు ఉన్నాయన్నారు. మోడీ ప్రభుత్వం దేశ రైతాంగానికి కనీస మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసుదేవరావు, కర్రి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.వైకుంఠరావు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వామినాథన్‌కు తన పరిశోధన పుస్తకం బహూకరించిన ఉప కులపతి జానకీరామ్(ఫైల్ ఫొటో)

ఉండి : హరిత విప్లవ పితామహుడు ఎంఎస్.స్వామినాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటు అని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. శుక్రవారం ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వామినాథన్ హరిత విప్లవానికి ప్రపంచ నాయకుడు నార్మన్ బోర్లాగ్‌తో కలిసి రైతులు, ఇతర శాస్త్రవేత్తలతో సామూహిక ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. 1960లో కరువు పరిస్థితుల నుంచి భారత్, పాకిస్తాన్‌ను రక్షించారని గుర్తు చేశారు. ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ సహకారంతో పోషకాహార పెరటి తోటల పెంపకం ప్రదర్శనల ప్రాజెక్టు నిర్వహించారని తెలిపారు. ఆయన మృతి భారతీయ వ్యవసాయ రంగానికి తీరనిలోటన్నారు.

భీమవరం విద్యార్థులతో కలిసి నిరసన తెలుపుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ

బాలికను హత్య చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

ఐద్వా ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం గాంధీనగర్ ప్రాంతంలో బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కొత్తపల్లి సుబ్బారాయుడు పాఠశాలలో ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడుతూ మహిళలు, బాలికలపై అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. తక్షణం ఈ అమానుషానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం రాజు బాలికలు పాల్గొన్నారు.

భీమవరంలో 14 ఏళ్ల బాలిక హత్యకు గురి కావడం పట్ల సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సొంత బాబాయే కిరాతకుడై హత్య చేయడం సభ్యసమాజం నివ్వెరపోయేలా చేసిందని తెలిపారు. బాలిక అత్యాచారానికి సైతం గురై ఉండొచ్చున్న వైనం మాటల కందని దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రధాని బేటీ బచావో, రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్న దిశ చట్టాలు బాలికలను సైతం కాపాడలేకపోవడం సిగ్గుచేటని తెలిపారు. దోషిని ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరగా విచారించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాలిక కుటుంబానికి, భూమి ,నష్టపరిహారం, గృహం అందించి ఆదుకోవాలని కోరారు.

తాడేపల్లిగూడెం : బాలికను హత్య చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఐద్వా ఆధ్వర్యంలో ఇటుకలగుంట గ్రామంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా మండల అధ్యక్షురాలు పాలు పూరి సత్యవతి మాట్లాడారు. అత్యాచారం చేసిన దోషిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పాలుపూరి వెంకయ్యమ్మ, మల్లిపూడి సీతామహాలక్ష్మి, పి.ధనలక్ష్మి, మాగంటి వెంకటరమణ మాట్లాడారు. అలాగే ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గూడెం పోలీసు ఐల్యాండ్ వద్ద నిరసన చేపట్టారు. ఐద్వా పట్టణ అధ్యక్షులు మీసాల పావని, కార్యదర్శి బి.యశోద హాజరయ్యారు. యశోద మాట్లాడారు.

నరసాపురం టౌన్ : బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన మావుళ్లును కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కమిటీ కోరింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడారు. కొత్తపల్లి సుబ్బారాయుడు స్కూల్లో నిరసన తెలిపారు.

భీమవరం రూరల్ : బాలికలు, యువతులపై అత్యాచారాలు, హత్యలు రోజు రోజుకూ పెరుగుతున్నా మహిళా కమిషన్ స్పందించడం లేదని, ఎపి మహిళా కమిషన్ ఏమైందనీ మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ప్రశ్నించారు. భీమవరం ప్రభుత్వాసుపత్రిలో శవపరీక్ష వద్ద ఉన్న బాలిక తల్లిదండ్రులను ఆమె పరామర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి వెండ్ర శ్రీనివాస్ నేతలు పాల్గొన్నారు.

నాగేంద్రనాథ్ మృతి రైతాంగానికి తీరని లోటు

ప్రజాశక్తి - భీమవరం

ప్రముఖ రైతు సంఘం నాయకులు వేర్నేని నాగేంద్రనాథ్ మృతి రైతాంగానికి తీరని లోటని వ్యవసాయ కమిషన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.నాగిరెడ్డి, రవిప్రకాష్‌వర్మ అన్నారు. నాగేంద్రనాథ్ మృత దేహాన్ని వారు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నాగేంద్రనాథ్‌తో తనకు 25 ఏళ్ల నుంచి పరిచయం ఉందన్నారు. రైతు సంఘాల్లో కలిసి పనిచేశామన్నారు. రవి వర్మ మాట్లాడుతూ తన తండ్రి సూర్యనారాయణరాజుకు నాగేంద్రనాథ్‌కు మధ్య ఎంతో అనుబంధం ఉండేదన్నారు. ఇద్దరూ కలిసి కొల్లేరు పరిరక్షణకు అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు.

ఒపిఎస్ అమలు కోరుతూ కొనసాగిన నిరసనలు

తణుకులో కరపత్రాలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - తణుకురూరల్

సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఐ.రాజగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణపవరం: యుటిఎఫ్ గణపవరం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పిప్పర సెంటర్లో జిపిఎస్ జిఒ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సిపిఎస్ సబ్ కమిటీ జిల్లా కోకన్వీనర్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. అనంతరం పిప్పర హైస్కూల్లో జరిగిన యుటిఎఫ్ మండల కమిటీ సమావేశానికి బి.రమేష్ అధ్యక్షత వహించారు. మండల కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు, ఆంజనేయులు మాట్లాడారు. నాయకులు ఎం.పెద్దిరాజు. ఎం.చిన్న, ఏసు, ఆత్మాప్రసాద్ పాల్గొన్నారు.

పెనుమంట్ర : జిపిఎస్, సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు బ్రాహ్మణచెరువు సెంటర్లో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షుడు పిఎన్‌వి.ప్రసాదరావు మాట్లాడుతూ పాత పెన్షన్ తప్ప జిపిఎస్‌ను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఎపిసిపిఎస్ ఇఎ జిల్లా అధ్యక్షుడు వీరవల్లి వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు సాయిరెడ్డి, డిఎన్‌వి.సత్యనారాయణ, ఏపీటీఎఫ్ నాయకులు కే.రాంబాబు,కొనకళ్ల రాంబాబు. ఎస్ టి యు నాయకులు హెచ్ ఎస్ వి సుబ్బరాజు,ఆచార్య. మండల సిపిఎస్ నాయకులు గూడూరి శ్రీనివాస్, ఎస్.విజయకుమారి, ఎం.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

అనధికార లే అవుట్లను ఉపేక్షించొద్దు

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్లానింగ్ అధికారులు, జిల్లాలోని మున్సిపాల్టీ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలోని వివిధ కేటగిరీల లేఅవుట్లపై సమీక్షించారు. కొత్తగా అక్రమ లేఅవుట్లు వేయడాన్ని నిరోధించడంతోపాటు, ఇప్పటికే గుర్తించిన అక్రమ లేఅవుట్లను తొలగించాలని ఆదేశించారు. ఐపిఎల్‌పి లేఅవుట్లు ఆమోదం పొందిన ప్రకారమే రూపొందించేలా పర్యవేక్షించాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ లేఅవుట్లు రెగ్యులరైజేషన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎఎల్‌యుడిఎ ప్లానింగ్ అధికారులు సుధాకర్, సురేఖ, భీమవరం టిపిఒపి గౌర్, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు నరసాపురం టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

దేవస్థానాల భూములు స్వాధీనం

ప్రజాశక్తి - వీరవాసరం

ఎంతో కాలంగా ఆక్రమణలకు గురై ఇతరుల స్వాధీనంలో ఉన్న దేవాదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన వీరవాసరం గ్రూపు దేవస్థానాలైన వీరేశ్వర, విశ్వేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానాలు, వేణుగోపాల, సీతారామ, కనకదుర్గమ్మ దేవస్థానాలను భూములను ఆయా శాఖాధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఇవి.సుబ్బారావు ఆధ్వర్యంలో ఆ శాఖ భీమవరం ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, వీరవాసరం గ్రూపు దేవస్థానాల కార్యనిర్వహణాధికారి పి.వేణుగోపాలం, వీరవాసరం, పాలకోడేరు ఎస్ఐలు రమేష్, నాళం శ్రీనివాసరావు బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారుల సమక్షంలో ఆక్రమణలకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని మరోసారి ఇతరులెవరు ఆక్రమించుకున్నా శిక్షార్హులంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వీరవాసరం దేవస్థానానికి చెందిన 3.83 సెంట్ల భూమి కోర్టు వివాదంలో ఉంది. ఈ భూమికి సంబంధించిన కోర్టు తీర్పు దేవస్థానానికి అనుకూలంగా వచ్చింది. ఇతరుల స్వాధీనంలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకోవాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖాధికారుల నుంచి వీరవాసరం దేవస్థాన అధికారులకు 2019 నుంచి ఆదేశాలున్నా గతంలో ఇక్కడ పని చేసిన ఏ అధికారీ చర్యలు తీసుకోలేదు. ఎట్టకేలకు ప్రస్తుతం దేవస్థానాల పాలకమండలి ఛైర్మన్లు కందుల సురేష్, పాలా నాగరాజు, యాళ్ల కృష్ణారావు చొరవతో దేవస్థానం భూములను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చికిలే మంగతాయారు, భీమవరం డివిజన్‌లోని పలువురు కార్యనిర్వహణాధికారులు, వీరవాసరం దేవస్థానాల పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నాన్నే చిదిమేశాడు

బాలిక హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

చిన్నాన్నే బాలికపై దారుణంగా అత్యాచారానికి పాల్పడి, ఆపై హత్య చేశాడని ఎస్పి రవిప్రకాష్ తెలిపారు. ఈ నెల 26వ తేదీన అదృశ్యమైన బాలిక హత్య కేసు వివరాలను భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. స్థానిక ఏడో వార్డులో బీసీ కాలనీలో నివాసం ఉంటున్న ములుకు అంజి, దుర్గ దంపతులకు ఒక కుమార్తె ఉంది. స్థానిక లూథరన్ హైస్కూల్లో ఏడో తరగతి చదువుతుంది. బాలిక తల్లిదండ్రులు ఈ నెల 26 తేదీన ఉపాధి నిమిత్తం కూలి పనికి వెళ్లారు. ఇంటికి వచ్చేసరికి కుమార్తె కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఎక్కడా ఆచూకీ లభ్యం కాలేదు. 27వ తేదీన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 28వ తేదీన వారు నివాసం ఉంటున్న ఇంటి వెనుక వైపు జమ్ము తుప్పల్లో బాలిక మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. దీంతో బాలిక తల్లి దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏలూరు రేంజ్ డిఐజి అశోక్‌కుమార్, ఎస్‌పి రవిప్రకాష్, డిఎస్‌పి మురళీకృష్ణ, భీమవరం డిఎస్‌పి శ్రీనాథ్, సిఐ శ్రీనివాస్ దర్యాప్తును కొనసాగించారు. దర్యాప్తులో బాలికకు వరసకు చిన్నాన్న అయిన ములుకు శివ బాలికపై అత్యాచారానికి పాల్పడి ఆపై హత్య చేసి ఇంటి వెనుక ఉన్న పొదల్లో పడేసినట్లు తేలింది. బాలిక తల్లిదండ్రులు పోలీసుల వద్దకు వెళ్లారని తెలుసుకొని శివ భీమవరం డిప్యూటీ తహశీల్దార్ గ్రంధి పవన్‌కుమార్ వద్ద లొంగిపోయాడని తెలిపారు. దీంతో శుక్రవారం అతడిని అరెస్ట్ చేశారు. డిజిపి ఆదేశాలతో త్వరలో ఛార్జ్‌షీట్ వేస్తామని తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

ప్రజాశక్తి - భీమవరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వరరావు, బి.వాసుదేవరావు అన్నారు. స్థానిక మెంటేవారితోటలోని సుందరయ్య భవనంలో హిందుత్వ రాజకీయాలు, ప్రతిఘటన పద్ధతులు, నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, ప్రభావం అంశంపై శుక్రవారం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ తరగతుల్లో సిపిఎం నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, నాగు, చైతన్య, ప్రసాద్, వరలక్ష్మి, సత్యవతి, రేణుక, అప్పన్న, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో కరెడ్ల రామకృష్ణ అధ్యక్షతన రెండోరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బలరాం, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ శిక్షణా తరగతులకు కర్రి నాగేశ్వరరావు, కరెడ్ల రామకృష్ణ, జవ్వాది శ్రీను, శిద్ధిరెడ్డి శేషుబాబు, వర్రి అప్పారావు, మడకా రాజు పాల్గొన్నారు.

'పాలకొల్లు పట్టణాభివృద్ధిలో ఆర్యవైశ్యులు కీలకం'

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు పట్టణ అభివృద్ధిలో ఆర్యవైశ్యులు కీలకపాత్ర పోషించారని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు చెప్పారు. దేవాదాయ శాఖకు చెందిన పాలకొల్లు శ్రీమన్యం జగ్గమ్మగారి సత్రంలో రూ.40 లక్షలతో ఎసి కళ్యాణ మండపాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మోషేన్‌రాజు మాట్లాడుతూ ఎందరో దాతలు పాలకొల్లులో సత్రాలు నిర్మించారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి సభ్యులు మేకా శేషుబాబు, ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ, సత్రం ఛైర్మన్ నంబూరి గంగాపవన్, పాలకొల్లు ఇన్‌ఛార్జి గుడాల గోపీ, చెల్లెం ఆనందప్రకాష్, యడ్ల తాతాజీ, గుణ్ణం నాగబాబు, చిలువూరి దత్తాత్రేయ వర్మ, ఇఒ ముచ్చర్ల శ్రీనివాస్, జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవిందరాజులు పాల్గొన్నారు.

సీసలిలో అన్న సమారాధన

ప్రజాశక్తి - కాళ్ల

మోహన్‌కృష్ణను అభినందిస్తున్న రామరాజు

మండలంలోని సీసలిలో ఉన్న విద్యాగణపతి ఆలయంలో దాతల సహకారంతో శుక్రవారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. లడ్డు వేలం పాట నిర్వహించారు. వేలంలో లడ్డు ను దక్కించుకున్న మద్దాల మోహన్‌కృష్ణను ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు అభినందించారు. ఈ అన్నసమారాధనకు వేలాది మంది భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సీసలి మాజీ సర్పంచి కట్రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచి తోట ఫణిబాబు, నూకల భోగేంద్రబాబు, కొమ్మన నాగబాబు, తోట హరిబాబు పాల్గొన్నారు.

బధిర విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మగాంధీ జయంతి ఉత్సవాల్లో శుక్రవారం బధిర విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అరసవల్లి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. బధిర పాఠశాల ఉపాధ్యాయులు పద్మనాభరాజు మాట్లాడుతూ ప్రతి ఏడాది అన్ని పండుగలు, జాతీయ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారని, ఇది ఒక చైతన్య స్ఫూర్తిదాయకమైన కార్యక్రమమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 34 మంది బాలికలకు రంగవల్లుల పోటీలు, 22 మందికి చిత్రలేఖన పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి ముగింపు రోజున బహుమతులను అందిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు హిమబిందు, హరిప్రియ, గాయత్రి, విజయ పాల్గొన్నారు.

రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రైతులకు శాశ్వత ప్రాతిపదికన మేలు చేయడానికే జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకాన్ని సిఎం జగన్ అమలు చేస్తున్నారని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నరసింహపురంలో శుక్రవారం జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకానికి సంబంధించి రైతులకు పత్రాలను ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా భీమవరం మండలంలో నరసింహపురం గ్రామాన్ని, వీరవాసరం మండలంలో నేలపోగుల గ్రామాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు.

'ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న వైసిపి'

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రజాస్వామ్య విలువలను వైసిపి ప్రభుత్వం కాలరాస్తుందని జనసేన పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జన సైనికుడు మైలవరపు రాజా అక్రమ అరెస్టును ఖండిస్తూ శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైసిపి నాయకులపై దుష్ప్రచారం చేశారనే నెపంతో రాజాను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కాశి, మండల అధ్యక్షులు పుల్ల బాబి పాల్గొన్నారు.

డిఎన్ఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల సిపిడిసి సెక్రటరీ గాదె జనార్ధన గుప్తా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్, పిఒ నోబుల్‌రాజ్, లయన్స్ ప్రెసిడెంట్ అన్నపూర్ణ, జోనల్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఎస్.కామేశ్వరావు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

రౌడీషీటర్ హత్య కేసులో మరో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల 17వ తేదీన జరిగిన బేరపు విజయ్ హత్య కేసులో పది మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు భీమవరం డిఎస్‌పి శ్రీనాథ్ తెలిపారు. స్థానిక టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఈ నెల 17న జరిగిన విజయ హత్య కేసును ఎస్‌పి యు.రవిప్రకాష్ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో సిఐ గుత్తుల శ్రీనివాస్ దర్యాప్తు చేశారన్నారు. ప్రధాన నిందితుడు రౌతుల రఘుతో పాటు మరో ముగ్గురిని శుక్రవారం అరెస్ట్ చేశామన్నారు. ఈ నెల 22వ తేదీన ఆరుగురిని అరెస్టు చేసి కోర్టుకు పంపించామని, శుక్రవారం మరో నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు పంపామని తెలిపారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

దళితుల పరిరక్షణకు పాటుపడాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - భీమవరం

దళితులకు శ్మశానవాటిక, భూములు పంపిణీ, పరిరక్షణకు పోరాడాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు కోరారు. విజయవాడలో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన మహాధర్నాకు జిల్లా నుంచి కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, దళిత్ శోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావుకు ఉభయ సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో దళితులు ఎదుర్కొనే శ్మశానవాటిక, భూములు పంపిణీ, పరిరక్షణకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు కె.క్రాంతిబాబు, జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ దళితుల భూముల రక్షణ కోసం ఉద్యమించాలని కోరారు.

త్వరలో ప్రతి దళిత పేటలో పర్యటిస్తాం

అఖిల భారత ప్రధాన కార్యదర్శి వెంకట్, జాతీయ నాయకులు శ్రీనివాసరావు

జిల్లా నాయకులు అందించిన వినతిపత్రంపై వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, డిఎస్ఎంఎం జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు స్పందించారు. త్వరలోనే జిల్లాలో దళిత పేటల్లో అధికంగా ఉన్న సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటిస్తామని తెలిపారు. జిల్లాలో చేస్తున్న పోరాటాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శులు కానేటి బాలరాజు, చిన్నం చిననాగేశ్వరరావు, మాదాసి గోపీ, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్యామ్‌బాబు, గొల్లా ఏడుకొండలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సంజీవరావు, యడ్ల చిట్టిబాబు, జె.వెంకటలక్ష్మి, పోతుల మృత్యుంజయ పాల్గొన్నారు.



శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తున్న క్రాంతిబాబు

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. తాడేపల్లి నుంచి సిఎం జగన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రశాంతి, జెసి రామ్‌సుందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు వీడియో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 384 క్యాంపులు 43 రోజుల పాటు నిర్వహించేలా ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. క్యాంపులు విజయవంతంగా నిర్వహించేందుకు కావాల్సిన మెడిసిన్ తదితర కిట్లు వైద్య ఆరోగ్య శాఖకు చేరుకున్నాయని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు 175 మంది డాక్టర్లతో సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, డిసిహెచ్ఎస్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

గణపవరం: మండలంలోని సిహెచ్. అగ్రహారంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి చుక్క అప్పారావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పివి.నారాయణ పిహెచ్ఎం అన్నకుమారి, ఆరోగ్య సహాయకులు నామాల రాజు, ఎఎన్ఎం ఏసమ్మ, ఎంఎల్‌హెచ్‌పి మాధురి పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష

కాళ్ల : ఈ నెల 30వ తేదీ నుంచి అక్టోబర్ 26వ తేదీ వరకు కాళ్ల మండలంలో ఉన్న 21 సచివాలయాల్లో రెండు టీమ్‌లుగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ జి.స్వాతి శుక్రవారం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమం నిర్వహణ గురించి ముందుగా అందరూ ప్రజాప్రతినిధులకు తెలిపేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని కోరారు.

పాలకోడేరు : పాలకోడేరు మండలంలో నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ నూకల మురళీగంగాధరరావు తెలిపారు. శనివారం గొరగనమూడిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

వైయస్ఆర్ వాహన మిత్ర చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్థానిక ఎఎంసి ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన వైఎస్ఆర్ వాహన మిత్ర పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం ద్వారా ప్రతి ఏటా ఆటోరిక్షా, ట్యాక్సి, మ్యాక్సిక్యాబ్, ఎండియు డ్రైవర్లకు రూ.10 వేల చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్లకు రూ.1.22 కోట్ల నమూనా చెక్కును ఆయన పంపిణీ చేశారు.

నరసాపురం టౌన్ : స్థానిక అల్లూరి కళ్యాణ మండపంలో నిర్వహించిన వైఎస్ఆర్ వాహన మిత్ర కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రసాదరాజు మాట్లాడారు. అనంతరం వాహనదారులకు వైఎస్ఆర్ వాహన మిత్ర నమూనా చెక్కును అందించారు.

పాలకొల్లు : వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ ఆధ్వర్యంలో పాలకొల్లులో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవిందరాజులు, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, చందక సత్తిబాబు, మైకేల్ రాజు పాల్గొన్నారు.

గణపవరం : ఉంగుటూరు నియోజకవర్గంలో ఆటో డ్రైవర్లకు శుక్రవారం వైఎస్ఆర్ వాహనమిత్ర కార్యక్రమంలో భాగంగా ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) శుక్రవారం చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ మాట్లాడారు.

రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - పోడూరు

రైతులను అధోగతి పాలు చేయకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బలరాం డిమాండ్ చేశారు. మండలంలోని కవిటం గ్రామంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తిగ నరసింహమూర్తి అధ్యక్షతన నిర్వహిస్తున్న రైతు సంఘం జిల్లా స్థాయి శిక్షణా తరగతులకు బలరాం ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే రైతులకు, కౌలు రైతులకు ముందస్తుగా బరకాలు అందించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో రెండు వేలకు పైగా ఆర్‌బికె కేంద్రాలను సరికాదన్నారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా కమిటీ సభ్యురాలు చింతపల్లి లక్ష్మీకుమారి, కమిటీ సభ్యులు చిర్లా పుల్లారెడ్డి, భాస్కరరావు, యాళ్లబండి నారాయణమూర్తి, దొంగ సత్యనారాయణ, కొప్పిశెట్టి సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, ఆకుమూరి శ్రీను, తాడి సుబ్బారావు, మైలాబత్తుల దానయ్య, కరకా వెంకట్రావు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణానికి రూ.6 లక్షల విరాళం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

చిన అమిరం శాశంతి వృద్ధాశ్రమం నూతన భవన నిర్మాణానికి పాతపాటి మురళీరామరాజు రూ. 6 లక్షల విరాళం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. నూతన భవన నిర్మాణ సారథులు బి.సత్యనారయణరాజు మాట్లాడుతూ పది మందితో ప్రారంభమైన ఈ వృద్ధాశ్రమం అరున్నర దశాబ్దాల్లో సుమారు వంద మందికి సేవా చేసే అవకాశం దాతలు కల్పించారని, నూతన భవనం నిర్మించి మరో 150 మందికి సేవ చేయడానికి నిర్మాణం చేపట్టామన్నారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు గొట్టుముక్కల రామరాజు, గొట్టుముక్కల కృష్ణంరాజు, వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ భవన నిర్మాణ ప్రోత్సాహకులు కలిదిండి గోపాలకృష్ణంరాజు, పాతపాటి మురళీ రామరాజు, చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

ఉండిలో కృష్ణంరాజు వర్ధంతి సభ

ఉండి : మండలంలోని మహదేవ పట్నంలో ఉన్న సన్‌రైజ్ ఫౌండేషన్ వయోవృద్ధుల ఆశ్రమంలో కృష్ణంరాజు ప్రథమ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు ఫాన్స్ అసోసియేషన్ నాయకులు గాదిరాజు వెంకటేశ్వరరాజు, పివి.రామరాజు మాట్లాడారు. వయోవృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గాదిరాజు రంగరాజు, యర్రా విక్రమ్, అడబాల శివ, వేగేశ్న అనంతలక్ష్మి, పెన్మెత్స రంగప్రసాద్‌రాజు, కేంద్రం నిర్వాహకులు సైపరాజు వాణి, ఉప్పల పాటి ఇందిర పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ప్రజాశక్తి - వీరవాసరం

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని డిపిఒ మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని రాయకుదురు ఉన్నత పాఠశాల, మహిళా జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచి గెడ్డం భారతి, గెడ్డం భాస్కరరావు, పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బరాజు, వి.నరసింహరావు, అంగర వేణు, కె.వీరాస్వామి పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై టిడిపి నేతల నిరసన

ప్రజాశక్తి - భీమవరం రూరల్

చంద్రబాబు అరెస్టుపై టిడిపి భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. దీక్షకు భీమవరం మాజీ ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు సంఘీభావం తెలిపారు. దీక్షాశిబిరాన్ని రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, టిడిపి నాయకులు ఎస్‌డి.నసీమాబేగం, మాదాసు కనకదుర్గ, ఎండి.షబీనా, బి.పద్మ, గంధం రాధ, మామిడిశెట్టి ప్రసాద్, గంటా త్రిమూర్తులు, కోళ్ల నాగబాబు, కముజు హరిబాబు, రేవు వెంకన్న, బొడ్డు మోహన్, గూడూరి సుబ్బారావు పాల్గొన్నారు.

ఉండి : చంద్రబాబు అరెస్టుపై నిరసనగా 16వ రోజు శుక్రవారం కొనసాగిన రిలే నిరాహార దీక్షలో బిసి నాయకులు బెలూన్లతో నిరసన తెలిపారు. ఈ దీక్షలకు ఎంఎల్‌ఎ మంతెన రామరాజు సంఘీభావం తెలిపారు. సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, పార్టీ మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, కిన్నెర వెంకన్న, కాగిత బుజ్జి, గురుగుబిల్లి సత్యనారాయణ, వనిమా శ్రీనివాస్, కర్రి శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, పాలపర్తి బాలాజీ పాల్గొన్నారు.

పాలకొల్లు : చంద్రబాబు అరెస్టుపై నిరసనగా పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద శుక్రవారం 17వ రోజు శాలివాహన కులస్తులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. శాలివాహన (కుమ్మరి) సంఘానికి మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ సంఘీభావం తెలిపారు. టిడిపి నేతలు మామిడిశెట్టి పెద్దిరాజు, పెచ్చెట్టి బాబు, జివి, జెపి, బిహెచ్.వెంకటేష్ పాల్గొన్నారు.

గణపవరం : చంద్రబాబును విడుదల చేయాలని కోరూతు శుక్రవారం తెలుగుదేశం ఎస్‌సి సెల్ మండల కమిటీ ఆధ్వర్యాన స్థానిక తహశీల్దార్ పి.లక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఆండ్రు నరసన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మధు, చిన్నా, సుబ్రహ్మణ్యం, యేహాన్ పాల్గొన్నారు.

ఆచంట : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఆచంటలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 17వ రోజు శుక్రవారం కొనసాగాయి. ఈ దీక్షలకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్‌బాబు, నేతలు కేతా మీరయ్య, బీరా నరసింహమూర్తి, వెలిశెట్టిబాబు రాజేంద్రప్రసాద్, తమన్నాపూడి శ్రీనివాస్‌రెడ్డి, గొట్టుముక్కల సూర్యనారాయణ పాల్గొన్నారు.

తణుకు : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి తణుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 17వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం వినూత్న రీతిలో ఉరితాళ్లతో నిరసన తెలిపారు.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku

O.S.No. 594/2020

Between:

Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***

VS

Arepalli Udaya Lakshmi another ***...Defendants***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:

1) ఆరేపల్లి ఉదయ లక్ష్మీ, భర్త: కృష్ణ రామ్మోహనరావు, హిందువు, స్త్రీ, 55 సం॥లు, డో.నెం. 25-6/1బి, గగ్గిపర్రు గ్రామం, యలమంచిలి మండలం.
2) వేముల వెంకటలక్ష్మీ, భర్త: వర్ధనరావు, హిందువు, స్త్రీ, 50 సం॥లు, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.03-10-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku

O.S.No. 189/2020

Between:

Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***

VS

Pajjuri Himabindu another ***...Defendants***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:

1) పజ్జూరి హిమ బిందు, భర్త: వెంకటేశ్వరరావు, హిందువు, స్త్రీ, 35 సం॥లు, డో.నెం. 22-5-12, బి.సి. చెర్వు గట్ట, పాలకొల్లు.
2) వేముల సత్యవతి, భర్త: ప్రసాద్, హిందువు, స్త్రీ, 50 సం॥లు, గగ్గిపర్రు గ్రామం, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.03-10-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku

O.S.No. 348/2020

Between:

Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***

VS

Veligatla Venkata Lakshmi another ***...Defendants***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:

1) వెలిగట్ల వెంకట లక్ష్మీ, భర్త: ప్రసాద్, హిందువు, స్త్రీ, 38 సం॥లు, గగ్గిపర్రు గ్రామం, యలమంచిలి మండలం.
2) పితాని సత్యనారాయణ, తండ్రి: గాంధి, హిందువు, పురుషుడు, 42 సం॥లు, కాజాపడమర గ్రామం, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.05-10-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku

O.S.No. 363/2020

Between:

Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***

VS

Midde Bhanumathi another ***...Defendants***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:

1) మిద్దే భానుమతి, భర్త: నాగేంద్ర ప్రసాద్, హిందువు, స్త్రీ, కంతేరు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం.
2) కట్టా పద్మావతి, భర్త: వెంకటేశ్వరరావు, హిందువు, స్త్రీ, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.06-10-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.

In The Court Of The 1st Additional Junior Civil Judge :: Tanuku

O.S.No. 352/2020

Between:

Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***

VS

Borra Geetarani another ***...Defendants***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:

1) బొర్రా గీతారాణి, భర్త: ప్రకాశరావు, హిందువు, స్త్రీ, కంతేరు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం.
2) జ్యోతి లక్ష్మీ, భర్త: శ్రీనివాసరావు, హిందువు, స్త్రీ, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.05-10-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పెనుమంట్ర

మార్టేరు ఎస్‌విజిహెచ్ హైస్కూల్ ప్రాంగణంలో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలకు ఎంతో ప్రాచుర్యం ఉందన్నారు. క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్టేరు సర్పంచి మట్టా కుమారి, జెడ్‌పిటిసి సభ్యులు కర్రి గౌరీ సుభాషిణి, బాస్కెట్‌బాల్ రాష్ట్ర అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.చక్రవర్తి, హై స్కూల్ హెచ్ఎం సిహెచ్.చినసూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

నవంబర్ 17, 18 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

భీమవరం రూరల్ : భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 17, 18 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతిరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఎస్ఆర్‌కె. నిషాంతవర్మ శుక్రవారం ఆవిష్కరించారు. ఇంగ్లీష్, ఫారిన్ లాంగ్వేజెస్ విభాగం హెడ్ డాక్టర్ బిహెచ్‌విఎన్.లక్ష్మి మాట్లాడుతూ ఆంగ్ల అధ్యయనంలో సమకాలీన ప్రతిబింబాలు (రిఫ్లెక్షన్స్ ఆన్ కాంటెంపరరీ ఇన్ ఇంగ్లీష్ స్టడీస్) అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

తణుకు రూరల్ : ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల డిగ్రీ, పిజీ(అటానమస్)లో ఎన్‌సిసి విభాగం వారు 19 ఆంధ్రా కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు స్వచ్ఛాతా హి సేవా పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళాశాల పరిసరాలు, మార్కెట్ యార్డు, ఎన్‌టిఆర్ పార్కులో ఉన్న విగ్రహాలను శుభ్రం చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎన్‌సిసి క్యాడెట్స్ ప్రతిజ్ఞ చేశారు.

<u>వేలం ప్రకటన</u>

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : ఏలూరు

ఇ.పి.నెం.216/2010

<u>ఓ.ఎస్.నెం.56/2005</u>

శ్రీమతి బొప్పన వాణి ***...డి. హెచ్.ఆర్***

మరియు

శ్రీమతి కాకరాల రంగనాయకమ్మ వగైరా ***...జె.డి.ఆర్స్***

పై నంబరు ఇ.పి.గ్రంధములో డిక్రీ ప్రకారము డి.హెచ్.ఆర్.కు రావలసిన బాకీ రాబట్టుటకు, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలోని జె.డి.ఆర్స్ తాలూకు 3/4వ వంతు వాటాను ది.21-09-2023వ తేదీని పై కోర్టులో వేలం వేయబడును. సదరు వేలంలో పాల్గొనదలచినవారు పై కోర్టు వారి ఎదుట **ది.20-10-2023వ తేదీని ఉదయం గం 10:30 ని॥లకు హాజరై వేలంలో పాల్గొనవచ్చును.**

<u>వేలం వేయబడు ఆస్తి వివరం</u>

పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, వెంకటాపురం పంచాయితీ, శివనగర్, కొత్తూరు రోడ్డులోని 550 చ॥గ॥లు అందులోని డోరు నెం.13/36రు పాత ఎసెస్మెంట్ నెం. 112152 గల యిల్లు మరియు కరెంటు కనెక్షనుతో సహ ఆస్తికి హద్దులు: ***<u>తూర్పు:</u>*** సంపంగి బుజ్జయ్య గారి యిల్లు. ***<u>దక్షిణం:</u>*** రోడ్డు. ***<u>పడమర:</u>*** రోడ్డు. ***<u>ఉత్తరం:</u>*** ఆర్నేపల్లి రంగారావు గారి యిల్లు. పై హద్దుల మధ్య గల 550 చ.గ.లు స్థలం అందులోని యిల్లులో జె.డి.ఆర్స్. తాలూకు 3/4వ వంతు వాటా ఆస్తి.

డి. హెచ్.ఆర్. విలువ : రూ.2,50,000/-లు
అమీనా విలువ : రూ.10,25,000/-లు
వేలం తేది : 20-10-2023

ఎస్.వి.ఆర్.గాంధీ
ఏలూరు, డి. హెచ్.ఆర్.తరపు న్యాయవాది
29-9-23. ఏలూరు.

<u>వేలం ప్రకటన</u>

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు, ప॥గో॥జిల్లా

<u>ఇ.పి. నెం. 89/2015</u> ఇన్ <u>ఒ.ఎస్. నెం. 367/2008</u>

మధ్య:

శ్రీ బలే రామకృష్ణ ***...DHr/DHr***

మరియు

శ్రీ బలే గంగాధరరావు (డైడ్) మరియు యితరులు ***...JDRs/ JDRs***

పై నెంబరు గ్రంధములో DHr తన బాకీని పై JDR లు వద్ద నుంచి వసూలు చేసుకొనే నిమిత్తం దాఖలు చేసిన ఈ ఇ.పి. గ్రంధములో దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **ది. 13-10-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట బహిరంగంగా వేలం వేయబడును. వేలంలో పాడుకొనదలచినవారు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీ ఆధార్ కార్డులతో వచ్చి షరతుల ననుసరించి వేలంలో పాల్గొనవలసినదిగా కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు.

<u>షెడ్యూలు ఆస్తి వివరం</u>

పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రారు, భీమడోలు మండలం, ఆగడాలలంక గ్రామం 1వ వార్డులో ఆర్.ఎస్. నెం. 1117/2రు దాఖలా పాత డోరు నెం. 1-5-7 నకు ప్రస్తుత డోరు నెం. 2-12 గల య. 0-09ట్లు ఆస్తిలో య. 0-03ట్లు ఖాళీ స్థలమునకు హద్దులు. **తూర్పు:** పంచాయతి రోడ్డు. **దక్షిణం:** JDR ల యొక్క మిగతా స్థలంలో గల పెంకుటిల్లు డోరు నెం. 2-12 (పాత డోరు నెం. 1-5-7). **పడమర:** రోడ్డు (గుండుగొలను టు చెట్టున్నపాడు). **ఉత్తరం:** కంసాల ధనాచార్యులు గారి వారసుల ఇల్లు మరియు స్థలం.

DHr Value : Rs. 2,50,000/-
JDR Value : పేర్కొనబడలేదు.
Amin Value : Rs. 2,00,000/- (తొమ్మిది సెంట్లు ఆస్తికి దానిని అనుసరించి దామాషాగా రూ. 1,33,333/-)

<u>నోట్:</u>

1. షెడ్యూలు ఆస్తి మీద ఎట్టి ఎన్‌కమ్‌బెరెన్సులు లేవు.
2. వేలంలో ఆస్తిని కొనుగోలు చేయు ఆసామి వేలం అయిన వెంటనే నాల్గవ వంతు వేలపు సొమ్ము మరియు ఫౌండేజ్ ఫీజు చెల్లించవలయును.
3. మిగులు వేలపు సొమ్ము రిజిస్ట్రేషన్ ఖర్చులతో సహా సదరు వేలం తేదీ లగాయితు 15 రోజులలో చెల్లించవలయును.
4. వేలం నియమ నిబంధనలు తెలుసుకొనుటకు పై కోర్టు ఆఫీసు నందు గాని, సెంట్రల్ నజారత్ ఆఫీసు నందు గాని సంప్రదించవలయును.

(కోర్టు వారి ఉత్తర్వులననుసరించి ప్రకటన జారీ చేయడమైనది)

KURAPATI PRITHVI RAJ
ఏలూరు Advocate, Eluru
తేది:29-9-2023 Cell: 8019826216